# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 219 పేజీలు - 6 సోమవారం 01 జూలై 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




# గాంధీ కుటుంబానికి డిఎస్ ఆత్మీయుడు: సిఎం రేవంత్‌రెడ్డి

**తొలి అక్షరం/నిజామాబాద్,జూన్ 30:** తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ పిసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ పాత్ర ఎనలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబానికి డిఎస్ ఆత్మీయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన చెప్పారు. 2004లో పిసిసి అధ్యక్షుడిగా సోనియా గాంధీకి తెలంగాణ ఏర్పాటు అవసరాన్ని చెప్పారని, దీంతో కరీంనగర్‌లో సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటుకు సమ్మతించారని సిఎం తెలిపారు. ఆదివారం ఉదయం డిఎస్ భౌతికకాయానికి సిఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. నిజామాబాద్‌లోని డిఎస్ నివాసానికి వెళ్లిన సిఎం రేవంత్, ఎంపి ధర్మపురి అరవింద్, కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో సిఎం మాట్లాడుతూ సోనియా గాంధీతో డిఎస్‌కు ఉన్న అనుబంధం కారణంగానే తెలంగాణ కల సాకారం అయిందన్నారు. 2004, 2009లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పిసిసి అధ్యక్షుడిగా ఆయన ఎంతో కృషి చేశారని సిఎం రేవంత్ కొనియాడారు.

### విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచెలుగా..

విద్యార్థి నాయకుడి నుంచి అంచెలంచెలుగా ఎదిగారని, కొన్ని అనివార్య పరిస్థితుల్లో డిఎస్ పార్టీకి దూరమైనా పార్లమెంట్ సెంట్రల్‌హాల్‌లో ఎదురు పడినప్పుడు సోనియాగాంధీ, ఆయన్ను ఆత్మీయంగా పలకరించేవారని సిఎం చెప్పారు. పార్టీలో లేకపోయినా డిఎస్ మనవాడు అని సోనియా గాంధీ అన్నారని, ఆ సమయంలోనే మళ్లీ పార్టీలో చేరుతానని ఆయన చెప్పారన్నారు. తాను చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా కప్పాలని మాత్రమే డిఎస్ కోరుకున్నారని అందుకే అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసినట్లు సిఎం తెలిపారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు ఆయన ఇంటికి వెళ్లి పార్థివ దేహంపై కాంగ్రెస్ జెండా కప్పారని ఆయన చివరి కోరిక నెరవేర్చామని రేవంత్ అన్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తుంచుకొని డిఎస్‌కు నివాళులు అర్పించానని సిఎం చెప్పారు.ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వం తరఫున కుటుంబ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. డిఎస్ కారణంగా అనేక మంది నాయకులు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన గౌరవం పెరిగే విధంగా ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు డిఎస్‌కు నివాళులు అర్పించాలని తనకు ప్రత్యేకంగా చెప్పారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. డిఎస్ ఇంటి నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర కంఠేశ్వర్, బైపాస్ రోడ్డు మీదుగా సాగింది. బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రంలో



## అవసరం ఉన్నంత వరకే ఉచిత రేషన్ ఇవ్వండి: వెంకయ్యనాయుడు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30:** ప్రజలకు అవసరం ఉన్నంత వరకు ఉచిత రేషన్? పథకం కొనసాగించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేంద్రానికి సూచించారు.దేశ ప్రజలకు ప్రధాని అందిస్తున్న సేవలు కొనసాగించాలని కోరారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్? సెంటర్?లో వెంకయ్యనాయుడు జీవితం, 13వ ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు లక్ష్యం, సందేశం, మహానేత వెంకయ్యనాయుడు జీవితం, ప్రయాణం అనే మూడు పుస్తకాలను ప్రధాని మోడీ వర్చువల్ గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ రిఫార్మ్?, పర్?ఫార్మ్?, ట్రాన్స్?ఫార్మ్? నినాదంతో ముందుకెళు_త్నారని కొనియాడారు. యువత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.


వివరాలు 2లో




# ఏడు నెలలు దాటిపోయింది..

**●కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ట్వీట్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7 నెలలు దాటిపోయింది.. ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు.. నోటిఫికేషన్ జారీ చేయకుండానే 2 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారు?అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎక్స్(ట్విట్టర్) వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు."రాహుల్ గాంధీ గారు. మీరు వ్యక్తిగతంగా నిరుద్యోగులను కలిశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పూర్తి చేస్తామని తెలంగాణ యువకులకు హామీ ఇచ్చారు. మీ పార్టీ మీ వాగ్దానాన్ని అనుసరించే తేదీలతో పాటు అన్ని ప్రముఖ వార్తాపత్రికలలో ఉద్యోగ క్యాలెండర్ కూడా ప్రచురించింది. ఇప్పటికి 7 నెలలు దాటిపోయింది. కానీ ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా జారీ చేయలేదు." అంటూ మండిపడ్డారు."ఎలాంటి నోటిఫికేషన్‌లు జారీ చేయకుండానే 2 లక్షల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను మీ ప్రభుత్వం ఎలా అందిస్తుంది?. తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యులు ఎవరూ పట్టించుకోనందున దయచేసి స్పందించండి." అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఏపీలో టెట్ నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధం




# బీటీపీఎస్ అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష..



**తొలి అక్షరం/ఖమ్మం,జూన్ 30:** మణుగూరు–పినపాక మండలాల సరిహద్దున ఉన్న భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(బీటీపీఎస్)లో అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు.మధిర క్యాంపు కార్యాలయంలో ఇవాళ(ఆదివారం) సాయంత్రం నిర్వహించిన సమీక్షలో జెన్కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. పిడుగుపాటు వల్ల జరిగిన అగ్నిప్రమాదంలో వాటిల్లిన నష్టం వివరాలను అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కకు బీటీపీఎస్ అధికారులు పలు విషయాలు వివరించారు.

### డిప్యూటీ సీఎంకు అధికారులు ఏం చెప్పారంటే?

అగ్నిప్రమాదం వ్యాప్తి చెందకుండా కేవలం గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అధికారులు తెలిపారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం నుంచి ఫైర్ ఇంజిన్లు తెప్పించి మంటలను అదుపు చేసినట్లు వివరించారు. అగ్నిప్రమాదాన్ని తనిఖీ చేసేందుకు సోమవారం భోపాల్ నుంచి బీహెచ్ఈఎల్ బృందం రానున్నట్లు


వివరాలు 2లో


# జులై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు

**- బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు చెల్లు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 30:**

కలోనియల్ యుగం క్రిమినల్ కోడ్‌లు కొత్తగా అమలులోకి వచ్చిన 'భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , భారతీయ సాక్ష్యా అధినియమ్'లకు సోమవారం నుండి మార్గం కల్పిస్తాయి, నేరాలను పూర్తిగా మారుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి అమలులోకి వస్తాయి. ఇది దేశంలో క్రిమినల్ జస్టిస్ సిస్టంను పూర్తిగా మార్చేస్తాయి.ఈ కొత్త క్రిమినల్ చట్టాలలో 'రాక్షసత్వ అంశాలు'(డ్రాకొనియన్ ప్రావిజన్స్) ఉన్నాయని, దానిని పున: పరిశీలించడానికి ప్రతిపక్షం డిమాండ్ చేసింది. అయినప్పటికీ ఈ కొత్త చట్టాలు జులై 1 నుంచి అమలులోకి రానున్నాయి.పార్లమెంటులో 2023డిసెంబర్ 21 ఈ కొత్త కోడ్స్ ను ఆమోదించింది. నాలుగు రోజుల తర్వాత రాష్ట్రపతి వాటికి ఆమోదం తెలిపింది. 2024 ఫిబ్రవరి 24న ఈ కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి అమలులోకి వస్తాయని ప్రకటించింది. దీంతో 163 ఏళ్లుగా కొనసాగుతున్న ఇండియన్ పెనల్ కోడ్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత అమలు కాబోతోంది.



## అవసరం ఉన్నంత వరకే ఉచిత రేషన్ ఇవ్వండి: వెంకయ్యనాయుడు

(మొదటి పేజీ తరువాయి)

మాతృభాషలను కేంద్రం ప్రోత్సహించడం గొప్ప విషయమని తెలిపారు. తాను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆదేశాలన్నీ భారతీయ భాషల్లోనే ఉండాలని పేర్కొన్నారు. భారతీయ భాషల తర్వాతే ప్రభుత్వ ఆదేశాలు ఆంగ్ల భాషలో ఉండాలని సూచించారు. మాతృభాష, సోదర భాష తర్వాతే ఇతర భాషలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 'ఉత్సాహం ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి రావాలన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను ప్రోత్సహించాలని, చట్ట సభలకు ఎంపికైన వారు హుందాగా ప్రవర్తించాలన్నారు. విలువలు పాటిస్తూ మాతృభాషను ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని కోరారు. విలువలు కాపాడాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందన్నారు. సిద్ధాంతం నచ్చకపోతే నాయకులు పార్టీ మారవచ్చని అయితే పార్టీ ద్వారా వచ్చిన పదవిని వదిలి వెళ్లాలని సూచించారు. రాజకీయాల్లో జవాబుదారీతనం తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. రాజకీయాల్లో కులం, ధనం ప్రభావం తగ్గి పోవాలని. గుణం చూసి నాయకులకు ఓటు వేయాలన్నారు. మార్పు రాకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని, దేశ ప్రతిష్టను నిలబెట్టాలంటే చెడు పోకడలను అడ్డుకోవాలి' అని వెంకయ్య నాయుడు కోరారు.

## బీటీపీఎస్ అగ్నిప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. బీహెచ్ఈఎల్ నిపుణులు పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన పూర్తి అంచనా వివరాలు రానున్నట్లు డిప్యూటీ సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ అగ్నిప్రమాదంపై సమగ్ర నివేదిక తయారు చేసి అందించాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆదేశించారు.

### ప్రమాదం జరిగిందిలా..!

పిడుగుపాటుతో బీటీపీఎస్ మొదటి యూనిట్‌కు చెందిన జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించాయి. దీంతో ముందస్తుగా మొదటి, రెండో యూనిట్లను షట్‌డౌన్ చేశారు. ఫైర్ ఇంజిన్లతో మంటలు అదుపు చేయడం సాధ్యం కాకపోవటంతో పెద్దఎత్తున ఫోం కెమికల్ ఉపయోగించారు. బీటీపీఎస్ సిబ్బంది, కార్మికులు, అగ్నిమాపక సిబ్బంది గంటన్నరపాటు శ్రమించి మంటలు అదుపు చేశారు. ప్రమాద సమయంలో కార్మికులు, ఉద్యోగులు అక్కడ లేకపోవటంతో ప్రాణనష్టం తప్పింది. జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవటంతో కోట్ల రూపాయల్లో నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భోపాల్ బృందం పరిశీలన అనంతరం దీనిపై తుది నివేదిక రానుంది.

## దేశ అత్యున్నత అధికారులుగా చిన్ననాటి మిత్రులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 30:** చిన్ననాటి మిత్రులు ఇద్దరు దేశ రక్షణదళాల అత్యున్నత కమాండర్లుగా మారారు. వీరు మరెవరో కాదు, దేశం లోని ఆర్మీ, నేవీ అధిపతులు. అడ్మిరల్ దినేష్ త్రిపాఠి భారత నౌకాదళ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. దినేష్ త్రిపాఠి, ఉపేంద్ర ద్వివేది 1970 లో మధ్యప్రదేశ్ రేవా లోని సైనిక్ స్కూల్‌లో కలిసి చదువుకున్నారు. నాటి నుంచే వారిద్దరి మధ్య బలమైన స్నేహబంధం ఉంది.ప్రస్తుతం వారు వేర్వేరు దళాలకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ పరస్పరం సలహా సంప్రదింపులు జరుపుతుంటారు. రక్షణ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి భరత్ భూషణ్ బాబు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని పోస్ట్ చేస్తూ " ఇద్దరు అద్భుతమైన విద్యార్థులను మిలటరీ అత్యున్నత సేవలు అందించగలిగే అధికారులుగా తీర్చి దిద్దిన అరుదైన గౌరవం రేవా లోని సైనిక్‌స్కూల్‌కు దక్కుతుంది" అని అభినందించారు. 1964 జులై 1 న జన్మించిన లెఫ్ట్ నెంట్ జనరల్ ద్వివేది 1984 డిసెంబర్ 15న సైన్యంలో చేరారు. అనంతరం వివిధ కీలక పోస్ట్‌ల్లో పనిచేశారు. నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించారు.

### జనరల్ మనోజ్ పాండే పదవీ విరమణ

ఆర్మీ చీఫ్‌గా రెండేళ్లు దేశానికి సేవలందించిన జనరల్ మనోజ్‌పాండే ఆదివారం పదవీ విరమణ చేశారు. ఆయన్ను గార్డ్ ఆఫ్ హానర్‌తో అధికారులు గౌరవించారు. పాండే 2022 ఏప్రిల్ 30న ఆర్మీ చీఫ్‌గా నియమితులయ్యారు. వాస్తవానికి ఆయన మే 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయన సర్వీస్‌ను ఒక నెల పొడిగించింది. దీంతో జూన్ 30న పదవీ విరమణ చేశారు.



# కాంగ్రెస్ తీరుతో సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు బంద్: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 30:** విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యుత్ బిల్లుల వసూలును ప్రయివేటు కంపెనీలకు అప్పగించే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయాలు తీసుకోబోతుందన్నారు. విద్యుత్ బిల్లుల వసూలును ఆదానీకి అప్పగించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ప్రయివేటు వ్యక్తుల చేతికి విద్యుత్ బిల్లులు వసూలు పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న పాతబస్తీకే పరిమితం కాదన్నారు. రాష్ట్రం మొత్తం విద్యుత్ బిల్లుల వసూలు ప్రయివేటు చేతిలోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు ఇక రాష్ట్రంలో ఉండదన్నారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు పెడతారన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి వచ్చినా విద్యుత్ రంగాన్ని ప్రయివేటు వ్యక్తులకు అప్పచెప్పడాన్ని కేసీఆర్ అంగీకరించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం, మోడీ కనుసన్నల్లో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మోడీ, అదానీ విధానాలను తెలంగాణలో రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ సంస్థ ప్రజల ఆస్తి దీన్ని ప్రయివేటు వ్యక్తులకు అప్పచెప్తున్నారన్నారు. ఓల్డ్ సిటీలో 45 శాతం మాత్రమే కరెంటు బిల్లులు వసూలు అవుతున్నాయని, అందుకే ప్రయివేటు వ్యక్తులకు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు.. ఇది ఓల్డ్ సిటీ ప్రజలను అవమానించే విధంగా ఉన్నాయన్నారు. సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తుంటే డిప్యూటీ సీఎం భట్టి వేలంలో పాల్గొన్నారని, శ్రావణ్ పల్లి బొగ్గు గనిని వేలం నుండి ఎందుకు తీసివేయించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదని స్పష్టం చేశారు.సింగరేణి బొగ్గు గనులను లీజుకు తీసుకున్న కంపెనీలను తాము అనుమతించమని బీఆర్ఎస్ ఇప్పటికే అభిప్రాయం చెప్పిందని వెల్లడించారు. విద్యుత్ బిల్లుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. విద్యుత్ ఉద్యోగుల పాత్ర నామమాత్రంగా మారే అవకాశం ఉందన్నారు. ప్రయివేటు వాళ్లకు అప్పగిస్తే విద్యుత్ వ్యవస్థ నాశనం



అవుతుందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, ఓల్డ్ సిటీలో ఆ లోపు కరెంటు బిల్లు వచ్చే కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఇప్పటి వరకు విద్యుత్ శాఖా మంత్రి మాట్లాడలేదని, దీనిపై అనుమానాలకు తావిస్తోందన్నారు.

## మణిపూర్ చిచ్చు వెనుక ప్రొఫెసర్ ఉదయ్‌రెడ్డి.. కేసు నమోదు

**తొలి అక్షరం/ఇంఫాల్,జూన్ 30:** మణిపూర్‌లో తెగల మధ్య ఆరని చిచ్చుకు బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయ సంతతి వ్యక్తి కారణం అని వెల్లడైంది. ఉదయ్ రెడ్డి అనే ఈ వ్యక్తిపై స్థానికంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఉదయ్‌రెడ్డి బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్ వర్శిటీలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.మణిపూర్‌లో మతాల పేరిట ఆయన పలు వర్గాల నడుమ ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నాడని మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో ఉదయ్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ దాఖలు అయింది. ఈ వ్యక్తి కెనడాలోని ఖలీస్థానీ శక్తులతో లింకులు పెట్టుకున్నాడని, మణిపూర్‌లో ఘర్షణలను రెచ్చగొడుతున్నాడని ప్రాథమిక సమాచారం అందింది. దీనితో ఈ దిశలో మణిపూర్ పోలీసు బృందాలు విచారణకు సిద్ధం అయ్యాయి. మణిపూర్‌లో చాలా నెలలుగా మైతీలు, నాగాల కుకీ తెగల మధ్య ఘర్షణలు సాగుతున్నాయి. ఈ వ్యక్తి తన రాతలతో ఇతరత్రా మైతీల మతవిశ్వాసాలను రెచ్చగొట్టేలా వ్యవహరించాడని ఫిర్యాదులో వెల్లడైంది. ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో ఈ ఫిర్యాదు దాఖలు అయింది. ఈ వ్యక్తి పనిచేస్తున్న బర్మింగ్‌హామ్ వర్శిటీకి ఇతని వివరాల గురించి తెలుసుకునేందుకు అధికారులు ఫోన్లు చేయగా అక్కడి నుంచి ఎటువంటి సమాధానం రాలేదు.ఇక ఉదయ్ రెడ్డి నుంచి కూడా ఈ విషయంలో ఇప్పటివరకూ పత్రికా ప్రకటన



వెలువడలేదు. వివరణ రాలేదు. ఉదయ్ రెడ్డి ఆయన అనుచరుల చట్టవ్యతిరేక కార్యకలాపాలు దేశ సార్వభౌమాధికారానికి, సమగ్రత సమైక్యతలకు భంగకరం అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ కోణంలోనే ఆయనపై దర్యాప్తు వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు. కాగా ఈ వ్యక్తికి ఖలీస్థానీ వర్గాలతో పాటు నార్కో టెర్రరిస్టు బృందాలతో కూడా సంబంధం ఉందని, నిందితుడి ఫోన్‌కాల్స్, ఆయన ఆర్థిక కార్యకలాపాలను ఆరాతీయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాగా ఈ వ్యక్తి ఎక్స్ సామాజిక మాధ్యమం ఖాతా నిలిపివేసి ఉంది. రెడ్డి తరచూ సామాజిక మాధ్యమంలో పలువురితో ఫోన్లలో మాట్లాడటం, ఆడియో ప్రసంగాలకు దిగడం వంటి పనులు చేస్తున్నాడు. మణిపూర్‌లో చట్టపరిరక్షక సంస్థలను ఏ విధంగా ప్రతిఘటించాల్సి ఉందనేది కూడా చెపుతున్నాడని, సవివరణలతో ఫిర్యాదీ పోలీసులకు తెలిపారని వెల్లడైంది. ఈ వ్యక్తి కదలికలను ఎప్పటికప్పుడు పసికట్టేందుకు , కార్యకలాపాలను అదుపులో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా చట్టపర సంస్థలు లుకౌట్ సర్కులర్ జారీ చేయాలని , దీని వల్ల దర్యాప్తు మరింత తేలిక అవుతుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు హోం మంత్రిత్వశాఖకు తగు సమాచారం అందించవచ్చునని వెల్లడైంది. ఈ కీలక నిందితుడు ఉదయ్‌రెడ్డి ఏ ప్రాంతం వాడనేది స్పష్టం కాలేదు. ఈ వివరాలు తెలిస్తే సమగ్ర దర్యాప్తునకు వీలేర్పడుతుందని వెల్లడైంది.

## అమర్ నాథ్: తొలి రోజున 14000 మంది దర్శనం

**తొలి అక్షరం/పహల్గాం,జూన్ 30:** దక్షిణ కశ్మీర్ హిమాలయాలలో ఉన్న అమర్ నాథ్ గుహను దాదాపు 14000 మంది భక్తులు శనివారం దర్శించుకున్నారు. ఇంకా వేలాది మంది భక్తులు దర్శనానికి వేచి ఉన్నారు. భక్తులలో వృద్ధులు, మహిళలు సైతం మొక్కవోని దీక్షతో ముందుకు కదులుతున్నారు. చాలా మంది ప్రార్థనలు చేసుకుంటూ ముందుకు కదులుతున్నారు. వాతావరణం చల్లగా ఉన్నా, మంచు విపరీతంగా ఉన్నా, ఎత్తైన కొండ దారులలో కదులుతున్నారు.వాలంటీర్లు, స్థానిక అధికారులు భక్తులకు రిఫ్రెష్మెంట్ స్టాళ్లు, మెడికల్ క్యాంపులు పెట్టి కష్టం కలగ కుండా చూస్తున్నారు. హెలికాప్టర్ల ఆకాశంలో చక్కర్లు కొడుతూ నిఘా ఉంచుతున్నాయి.మంచుతో ఏర్పడిన శివలింగాన్ని చూసి చాలా మంది కళ్లలో భక్తిభావంతో నీళ్లు తిరిగాయని సాక్షులు తెలిపారు. రానున్న రోజుల్లో వేలాది మంది దర్శనానికి కదులుతు న్నారు. అమర్ నాథ్ యాత్ర మామూలు జర్నీ కాదు. అదో పవిత్ర యాత్ర.



## విదేశాల్లో ఉద్యోగాలంటే నమ్మకండి!..

### - సైబర్ నేరాలపై వీసీ సజ్జనార్ ఆసక్తికర ట్వీట్




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 30:** టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారన్న విషయం తెలిసిందే. ప్రజలకు సామాజిక అవగాహన కలిగించేలా ఎప్పుడు ఏదో ఒక పోస్ట్ పెడుతుంటారు.ఈ నేపథ్యంలోనే ఇవాళ సజ్జనార్ ట్విట్టర్ లో పెట్టిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది. దీనిలో సైబర్ నేరాలు చేస్తున్నారనే నెపంతో శ్రీలంకలో 137 మంది భారతీయులను శ్రీలంక పోలీసులు అరెస్ట్ చేశారని ఓ పత్రిక ప్రచురించిన కథనాన్ని ఆయన పోస్ట్ చేశారు. దీనిపై విదేశాల్లో ఉద్యోగాలంటే నమ్మకండి. మీ ఉద్యోగ ఆశను అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లు ఆసరాగా తీసుకుని నట్టేట ముంచుతున్నారని నిరుద్యోగులను అలర్ట్ చేశారు.సాఫ్ట్ వేర్ ఉద్యోగాలిప్పిస్తామని విదేశాలకు తీసుకెళ్లి.. సైబర్ నేరాలు చేయిస్తున్నారని, ఇటీవల కంబోడియాలో నిరుద్యోగ యువత వారి వలలో చిక్కుకుని నరకం చూసిన విషయం బయటకు వచ్చిందని గుర్తుచేశారు. తాజాగా అలాంటి ఘటనలే శ్రీలంకలోనూ జరుగుతున్నాయని, సైబర్ నేరాలు చేస్తున్నారంటూ దాదాపు 137 మంది భారతీయులను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారని తెలియజేశారు. ఉద్యోగాల కోసం దళారులను సంప్రదించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని, వారి మాయమాటల్లో పడి ఇబ్బందులకు గురికావద్దని సూచించారు.

## ఏపీలో టెట్ నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధం



**తొలి అక్షరం/అమరావతి,జూన్ 30:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష కొత్త నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధమైంది. జులై 1న టెట్ నోటిఫికేషన్, 2న సమాచార బులెటిన్ విడుదల చేయనున్నారు.నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్, షెడ్యూల్, దరఖాస్తుల స్వీకరణ, సిలబస్‌తో పాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధివిధానాలను విద్యాశాఖ అధికారులు ఖరారు చేశారు. ఈ సమాచారాన్ని జులై 2 నుంచి https://cse.ap.gov.in/ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. అదనపు సమాచారం కోసం కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని సూచించారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6వరకు గత ప్రభుత్వం టెట్ నిర్వహించగా.. 2.35లక్షల మంది హాజరైతే, వారిలో 1,37,903 మంది (58.46శాతం) అర్హత సాధించారు. అయితే, కొత్త ప్రభుత్వం పాత డీఎస్సీని రద్దు చేసి, కొత్తగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో తాజాగా బీఈడీ, డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు ఇటీవల టెట్‌లో ఫెయిలైన వారికి అవకాశం కల్పిస్తూ కొత్తగా టెట్ నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. డీఎస్సీలో టెట్ మార్కులకు 20శాతం వెయిటేజీ ఉంది.

# మధుకర్ రెడ్డీ తండ్రి అంతిమ యాత్రలో జెడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్30:** నర్సింహులపేట మండలం జయపురం గ్రామ వాసి తొర్రూర్ డివిజన్ కేంద్రం ఆర్యభట్ట స్కూల్ కరస్పాండెంట్ మధుకర్ రెడ్డి తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యాకూబ్ రెడ్డి (85) అనారోగ్యంతో ఆదివారం వారి స్వగృహంలో చనిపోగా తొర్రూర్ మండలం జెడ్పీటీసీ శ్రీనివాస్ నాయకులు పార్థివ దేహానికి నివాలర్పించి కుటుంబ సభ్యులనుపరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నరు.

# ర్యాలీ నిర్వహిస్తున్న కబడ్డీ క్రీడ యువకులు

### - క్రికెట్ అభిమానుల విజయోత్సవ ర్యాలీ



**తొలి అక్షరం/మరిపెడ,జూన్30:** భారత క్రికెట్ జట్టు టీ ట్వంటీ ప్రపంచ కప్ సాధించడంతో మరిపెడ యువకులు భారీగా సంబురాలు జరుపుకున్నారు.ఐసీసీ ట్రోఫీని సాధించాలనే పదమూడు సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ భారత పురుషుల జట్టు శనివారం రాత్రి ఉత్కంఠ భరితంగా సాగిన ట్వంటీ–ట్వంటీ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణ ఆఫ్రికా జట్టుపై గెలవడంతో ఆదివారం మరిపెడ పట్టణంలో క్రికెట్ అభిమానుల, యువకులు బైకు ర్యాలీ నిర్వహించారు.మువ్వన్నెల జెండాలు చేబూని,జై భారత్ నినాదాలతో హోరెత్తిస్తూ పట్టణ వీధుల్లో భారీ ర్యాలీగా సాగారు.తమ అభిమాన క్రికెటర్లకు జేజేలు పలుకుతూ,బాణాసంచా కాల్చి,ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు.క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ ల అద్భుత ఆటతీరుతో భారత జట్టు అద్భుత విజయం సాధించిందని,ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమైనదని అభిమానులు పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ఉడుగుల రాజు,ఉప్పల సతీష్,రేఖ రమేష్,ఏడెల్లి శివ,పొదిల్ల శ్రీకాంత్,గంధసిరి వేణు, గుండగాని స్టాలిన్,పట్ల వంశీ,భరత్,సంపత్,నవీన్, గంధం వీరన్న,సందీప్, మహేష్,శేఖర్, తరుణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాగన్న సేవలు పార్టీకి తీరని లోటు

### - ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్30:** నాగన్న సేవలు పార్టీకి తీరని లోటని మానుకోట శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ కొనియాడారు. తొర్రూర్ మండల కేంద్రము లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించి నటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంగునూరి నాగన్న పార్థివ దేహనికి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.నెల్లికుదురు మండల కేంద్రంలోని నైనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంగునూరి నాగన్న ప్రమాదవశాస్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం ఓ మంచి నాయకుణ్ణి కోల్పోయామని ఎమ్యెల్యే మురళి నాయక్ అవేదన వ్యక్తం చేశారు.నాగన్న కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగాఉంటుదన్నారు.పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన వారిలో డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,సీనియర్ జిల్లా నాయకులు,మండల నాయకులు గ్రామ యూత్ అధ్యక్షులు ఏర్పుల క్రిష్ణ, గ్రామ నాయకులు,సమరం గౌడ్,యాకసాయిలు, సైదులు,మహేందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మా భూమిలో మీకు పనేంటి...?

### - రెవెన్యూ అధికారులను ప్రశ్నించిన గుండెపూడి గ్రామస్తులు - వెంటనే డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలి





**తొలి అక్షరం/మరిపెడ,జూన్30:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపుడి గ్రామ శివారులో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ పరిధిలోని బంచరాయి 430 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి భూమిలో రెవెన్యూ అధికారులు వచ్చి మరిపెడ మున్సిపాలిటీ కి సంబంధించిన డంపింగ్ యార్డ్ కొరకు పనులు మొదలుపెట్టడం జరిగింది. విషయం తెలుసుకున్న గుండెపుడి గ్రామస్తులు అంత ఘటన ప్రదేశానికి చేరుకొని పనులు వెంటనే నిలిపివేయాలని రెవిన్యూ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.మరిపెడ మున్సిపాలిటీకి సంబంధించిన భూములు చాలా ఉన్నాయనీ మీరు ఏదైనా కట్టాలి అనుకుంటే వాటి పరిధిలో కట్టండి అంతేకానీ తమ గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిలో కడితే ఇక్కడి ప్రజలు చూస్తూ ఊరుకోరు అవసరమైతే ధర్నా చేయడానికి అయినా సిద్ధం అని గ్రామ ప్రజలు,నాయకులు అంత ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యర్థ పదార్థాలు అన్ని తీసుకువచ్చి ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న రైతులంతా కాలుష్యం రోగాల బారిన పడే అవకాశం ఉందనీ వాపోయారు.కాబట్టి ఇంకా వేరే ఇతర రైతులకి ప్రజలకి ఉపయోగపడే ఏదైనా సరే ఇక్కడ కట్టుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు అన్నారు.కానీ రెవెన్యూ అధికారులు మాత్రం ఇక్కడ డంపింగ్ యార్డ్ కట్టడం లేదు బొందలు పూడ్చడానికే వచ్చాం అని మాట మార్చి సాకులు చెబుతున్నారు అంటూ ప్రజలంతా ఆగ్రహంతో ప్రశ్నించడంతో పనులు నిలిపివేసి అక్కడినుండి వెళ్ళిపోయారు.అనంతరం గ్రామస్తులు అంత కలిసి మరిపెడ లో ఉన్న రెవెన్యూ ఆఫీస్ కి వెళ్లి తమ భూమిలో ఎలాంటి డంపింగ్ యార్డ్ కట్టడానికి తమ ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోము అంటూ రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. దానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు కూడా సానుకూలంగా స్పందించాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,యువత,ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అపూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ),జూన్30:** తొర్రూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1989-90 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్ లో అందరూ ఒకే చోట చేరి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.గత స్మృతులను నెమరు వేసుకున్నారు.34సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో వారు ఎంతో ఆనందంగా గడిపారు.ఆ తరగతిలో చేసిన చిలిపి జ్ఞాపకాలు గురువులు వేసిన శిక్షలు గత జ్ఞాపకాలను తలుచుకొని అందరూ ఎంతో ఉత్సాహంగా గడిపారు.ఆనాటి గురువులు హనుమాన్ల రంగారెడ్డి,కిషన్ రావు, సత్యారెడ్డి, లలితా,విజయలక్ష్మి, శ్రీనివాస్,రంగారెడ్డి లను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.పదవ తరగతి విద్యార్థి సంఘాన్ని రిజిస్టర్ చేయించుకుని ప్రతి సంవత్సరం ఇదేవిధంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కుర్ర శ్రీనివాస్, వజిన పల్లి అనిల్ కుమార్,డాక్టర్ ఎస్.నాగవాణి, సిహెచ్.రాము,డి.రాజు,నిమ్మల వెంకన్న, మారిపల్లి రాజు,గాదె గాని రాంబాబు,జి.మంగయ్య,అలువాల సోమయ్య, మంగళపల్లి ఆశయ,సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు న్యాయం చేయండి

### - మోతిలాల్‌కి ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలి - ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్30:** నిరుద్యోగులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరడం లేదని గతంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి, కోదండరామిరెడ్డి అండ్ టీం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకే 30లక్షల మంది నిరుద్యోగుల తరఫున మోతిలాల్ నాయక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నాడని తెలిపారు.వెంటనే నిరుద్యోగులకు న్యాయం చేసి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని దక్షిణ భారత జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గాంధీ హాస్పటల్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్ ను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1వ తేది అక్టోబర్,2023న ప్రెస్ క్లబ్ సోమాజిగూడలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాటి అసెంబ్లీ సాక్షిగా నేటి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,ప్రొఫెసర్ కోదండ రామిరెడ్డి,బల్మూరి వెంకట్,మహమ్మద్ రియాజ్,తీన్మార్ మల్లన్న, ఆకునూరి మురళి లాంటి వారంతా నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు గ్రూప్–1 పోస్టులను 1: 100 చొప్పున ఇంటర్వ్యూలు నిర్వహించాలని అన్నారు.గ్రూప్–2,గ్రూప్–3 పోస్టులను పెంచాలని కోరారు.మెగా డీఎస్సీ నిర్వహించి 25వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.జీవో 46 ను వెంటనే రద్దు చేసి అలాగే డీఎస్సీ నార్మలైజేషన్ చేసి ఇంటర్వ్యూలు నిర్వహించడమే కాకుండా ప్రతి పరీక్షకు రెండు నెలల చొప్పున గ్యాప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులది న్యాయమైన డిమాండ్లు అని వాటికి ఒక పైసా ఖర్చు కాదని అన్నారు.తక్షణమే పరిష్కరించాలని ప్రొ.గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.ఏడు రోజులుగా పైడి మాండ్ల కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్ ఆరోగ్యం క్షీణించక ముందే ప్రభుత్వం వెంటనే స్పందించి వారి దగ్గరికి వెళ్లి దీక్ష విరమింప చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మత్తు ఏ మత్తులో పడిపోయిన చిత్తాయి పోతావూరా..?

### - సాహిత్య పురస్కారంలో కవితకు సత్తాచాటిన బొమ్మిడి



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్30:** మత్తు ఏ మత్తులో పడిపోయిన చిత్తాయి పోతావురా అనే కవి సమ్మేళనంలో నెల్లికుదురు మండలం శ్రీ రామగిరి గ్రామానికి చెందిన కవి రచయిత బొమ్మిడి వినోద్ రెడ్డి తన చత్తాచాటాడు.ఆదివారం సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో జరిగిన ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిరహించగా సూర్యాపేటలో బొమ్మిడి వినోద్ రెడ్డి తనదైన శైలిలో మత్తు ఏ మత్తులో పడినా చిత్తయిపోతావురా అనే శీర్షికతో మొదలైన తన మధుర స్వరరాగ రంజితమై సుస్వరంగా సాగిన కవిత గానం సభికులను ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు డాక్టర్ నాలేశ్వరం శంకరం,శ్రీశ్రీ కళావేదిక జాతీయ అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా వచన కవిగా బొమ్మిడి వినోద్ రెడ్డికి మధుర సాహిత్య పురస్కారం అందజేశారు.కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పోతుగంటి వీరాచారి,కొల్లి రమావతి,ఈశ్వరి,భూషణం,కవులు, కళాయిత్రులు పాల్గొన్నగా ఈ కవి సమ్మేళనంలో పాల్గొన వినోద రెడ్డి ఎన్నో ఎన్నో అవార్డులు కవిత పుస్కరణలు అందుకొని ప్రముఖ సాహితీ రచయిత లతో సన్మానలను అందుకొనడంపట్ల ప్రముఖ జానపద కళా కారులు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆదూరి కళాధర్ రాజు,గ్రామ జానపద కళాకారులు హర్శ్యం వ్యక్తం చేశారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్30:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మోదుగులగూడెం జడ్పిఎస్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన 1984-85 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బృందావనం ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాల తరువాత ఒకే దగ్గర కలవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 40 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను



నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని,విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సత్యనారాయణ, వెంకన్న,నారాయణ,బుచ్చయ్య,బొబ్బ పద్మ,వాణిశ్రీ, ఉదయశ్రీ, శైలజ,అనుజ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ

**- కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ బీఆర్ఎస్ దే అధికారం - కొందరు పార్టీ మారినంత మాత్రాన ఒరిగేది ఏమీ లేదు - ఉద్యమకారుడు,మాజీ ఎంపిటిసి మారుపంగు వెంకన్న**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్30:** బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని,2028లో బీఆర్ఎస్ పార్టీ ధే అధికారం అని తెలంగాణ ఉద్యమకారుడు,మాజీ ఎంపిటిసి మారుపంగు వెంకన్న అన్నారు.ఆదివారం నర్సింహులపేట మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...ఉద్యమ కాలంలో ఉన్న నేపథ్యం ఆనాడు బిఆర్ఎస్ పార్టీ నేడు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని ఆయన పేర్కొన్నారు.గెలుపు ఓటములు సహజమని గెలిచినంత మాత్రాన విర్రవీగి పోతే అహంకారంతో మళ్ళీ పతనానికి దారి తీస్తారని ఆయన పేర్కొన్నారు.కొందరు బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని 2028 లోవారికి గుణపాఠం చెప్పడం



ఖాయమన్నారు.నేడు రాష్ట్రంలో కొందరు పార్టీ మారిన నేతలు వాళ్లు అవసరాల కొరకు పార్టీ మారుతున్నారే తప్ప మరొకటి కాదన్నారు.వారు పోయినంత మాత్రాన పార్టీకి నష్టమేమీ లేదని, బీఆర్ఎస్ పార్టీ సముద్రమని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ నేపథ్యం కలిగిన నాయకులు, బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో త్వరలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. 2001 నుండి 2024 వరకు నిరంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షగా కొట్లాడిన పార్టీ అని గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని, పలు సంక్షేమ పథకాలు, విద్యుత్ కాంతులతో వెలుగులు నింపాయన్నారు.మేధావులు, ఉద్యోగులు,కర్షకులు,కార్మికులు ప్రజలు,రైతులు ప్రతి ఒక్కరూ కెసిఆర్ నాయకత్వంలో పనిచేయుటకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.2028 లో కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# భారీగా గంజాయి పట్టివేత: వ్యక్తి అరెస్ట్

**తొలి అక్షరం/ములుగు, జూన్ 30:** నిషేదిత గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిరూ. 4 లక్షల విలువ గల గంజాయిని స్వాధీన పరుచుకున్నట్లుగా ఏటూరునాగారం ఏఏస్పీ మహేష్ బాబా సాహెబ్ గీతే తెలిపారు.పోలిసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా ఏస్పీ పి.శబరిష్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున మధ్యహ్నం 1:30 గం.. సమయంలో ఏటూరునాగారం ఏస్సై తాజోద్దిన్ ఏటూరునాగారం చెక్ పోస్టు వద్ద వాహన తనికీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి పోలిసులను చూసి పారిపోతుండగా అనుమానంతో పోలిసులు అతని పట్టుకుని చూడగా అతని వద్ద 16 కేజీల గంజాయి పట్టుబడిందని, పట్టుకున్న గంజాయి విలువ 4 లక్షల వరకు ఉంటుందని ఏటూరునాగారం ఏఏస్పీ తెలిపారు.కాగా నిషేదిత గంజాయి తరలిస్తూ పట్టుబడిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని



అల్లూరి సీతారామరాజు జిల్లా ఏటపాక మండలంలోని గూండాల కాలనీ గ్రామానికి చెందిన పిల్లం వీర్రాజు(29), తండ్రి సోమరాజు,వృత్తిరీత్యా పెయింటర్ గా పని చేస్తున్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.పట్టుకున్న వ్యక్తిని ఏఏస్పీ కార్యాలయం ఆవరణలో శనివారం రోజున నిందితుడిని ఆరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏఏస్పీ మహేష్ బాబాసాహెబ్ గీతే మాట్లాడుతూ.. గంజాయి అక్రమంగా తరలిస్తున్న రవాణాను నిరోధించేందుకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సర్కిల్ ప్రాంతంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై ఎస్కే తాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ రామారావు, పోలీసులు గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం - ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కింది - జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు**

**తొలి అక్షరం/వర్ధన్నపేట,30జూన్ :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు అన్నారు.వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి స్వగృహం వద్ద కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని,గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు డిక్లరేషన్ ద్వారా రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన హామీ కూడా నెరవేరుస్తూ కేబినెట్ ఆమోద ముద్రతో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనమని అన్నారు.



ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తానని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండౌతపురం మాజీ సర్పంచ్ మరుపట్ల సాయికుమార్, దమ్మన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు చీరబోయిన రాజు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్30:** తొర్రూర్ మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన గుంశావలి రజియా దంపతుల కుమార్తె ఆస్మా ఇటీవలే అకాల మరణం చెందగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ. వారి కుటుంబానికి ఎల్లవేళ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తొర్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,తొర్రూర్ మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,చికాటాయపాలెం గ్రామ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల9న లంబాడిలందరు శీతల పండగ జరుపుకోవాలి

**- లంబాడీల ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ సెక్రటరీ తేజావత్ రాంమూర్తి నాయక్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్30:** డోర్నకల్ నియోజక వర్గం సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ సెక్రటరీ తేజావత్ రాంమూర్తి నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు తేజావత్ రాంమూర్తి నాయక్ మాట్లాడుతూ..ఈ నెల 9వ తేదిన లంబాడిలందరు శీతల పండగ జరుపుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు.లంబాడీల ఐక్యవేదిక జాయింట్ సెక్రెటరీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ యాదవ్,చీప్ కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లు,లంబాడీల ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ సెక్రటరీ తేజావత్ రాంమూర్తి నాయక్ నియామక పత్రం అందజేశారు.అనంతరం తేజావత్ రాంమూర్తి నాయక్ మాట్లాడుతూ...తనను నియమించిన రాజ్ కుమార్ యాదవ్,రమేష్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.లంబాడీల విద్య,వైద్య,ఉద్యోగం రాజకీయ ఇతర అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువతను పగతి చైతన్యం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# భక్తులతో కిటకిటలడిన ఏడుపాయల

**- దుర్గమ్మ చల్లగా చూడు తల్లి**

**- ఏడుపాయలలో జనమే జనం**

**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్30:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పలువురు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం,కుంకుమార్చనలు,తలనీలాలు,బోనాలు, సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా దేవదయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డి,ఏడుపాయల చైర్మన్ సతెల్లి బలగౌడ్,రవి వీర్ కుమార్,సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు,యాదగిరి,శ్రీకాంత్ తదితరులు ఏర్పాటు చేశారు.వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్,రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై నరేష్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.



# భారత జట్టుపై బీసీసీఐ కనకవర్షం..




సుదీర్ఘ కాలం తర్వాత ప్రపంచకప్ కలను నెవవేర్చిన భారత క్రికెట్ జట్టుకు ఊహించని రీతిలో భారీ బహుమతి లభించింది. విదేశీ గడ్డపై భారత జెండాను రెపరెపలాడించిన క్రికెట్ జట్టుపై కానుకల వర్షం కురిసింది.దక్షిణాఫ్రికాను చిత్తు చేసి ట్రోఫీని ముద్దాడిని టీమిండియాకు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) భారీ నగదు బహుమతిని ప్రకటించింది. అక్షరాలా రూ.125 కోట్ల నగదు బహుమతిని కానుకగా అందించింది. ఈ విషయాన్ని బోర్డు చైర్మన్ జై షా ప్రకటించారు.'ఐసీసీ పురుషుల టీ 20 ప్రపంచకప్ 2024 గెలిచిన భారత జట్టుకు రూ.125 కోట్ల నగదు బహుమతిని ప్రకటిస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉంది. ప్రపంచకప్ మొత్తం భారత జట్టు అసాధారణ ప్రతిభ, దృఢ సంకల్పం, క్రీడా నైపుణ్యం ప్రదర్శించింది. అత్యుత్తమ విజయం సాధించిన ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయ సిబ్బందికి అభినందనలు' అంటూ జై షా 'ఎక్స్'లో పోస్టు చేశారు.అమెరికా వేదికగా శనివారం జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై చారిత్రాత్మక విజయం సాధించిన భారత్ టీ 20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఐసీసీ నిర్వహించిన ఈ టోర్నీలో విజేతకు అంటే భారత జట్టుకు రూ.20.42 కోట్ల (2.45 మిలియన్ డాలర్లు) నగదు బహుమతి లభించింది. రన్నరప్‌గా నిలిచిన సఫారీలకు రూ.10.67 కోట్లు (1.28 మిలియన్ డాలర్లు) నగదు బహుమతి దక్కింది. కాగా విజయం సాధించిన భారత జట్టు ప్రస్తుతం ఇంకా విదేశీ గడ్డపైనే ఉంది. రెండు మూడు రోజుల్లో స్వదేశం రానుంది.స్వదేశానికి ప్రపంచకప్ తీసుకువస్తున్న భారత క్రికెట్ జట్టుకు స్వాగతం పలికేందుకు అఖండ భారతదేశం ఆత్రుతగా ఎదురుచూస్తోంది. ట్రోఫీ సాధించిన సందర్భంగా శనివారం అర్ధరాత్రి మొత్తం భారత్ నిద్రపోలేదు. వీధుల్లోకి వచ్చి కేరింతలు కొడుతూ.. కేక్‌లు కోస్తూ.. టపాసులు పేలుస్తూ.. ర్యాలీలు తీస్తూ.. నినాదాలు చేస్తూ హోరున సంబరాలు చేసుకున్నారు. ఇక ట్రోఫీని పట్టుకుని వస్తున్న ఆటగాళ్లకు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతం పలికేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు. కాగా ప్రపంచకప్ ట్రోఫీతో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో లేకపోతే ప్రధాన నగరాల్లో భారత జట్టు పర్యటించాలని అభిమానులు కోరుతున్నారు.

# క్రికెట్ అభిమానులకు పండగే.. తెలంగాణలో కొత్తగా మూడు స్టేడియంలు..




బీసీసీఐ సహకారంతో రాష్ట్రంలో క్రికెట్ సర్వతోముఖాభివృద్ధికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కొన్ని విప్లవాత్మక నిర్ణయాలను తీసుకుంది. ఆదివారం జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కార్యదర్శి దేవ్‌రాజ్, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ క్రికెటర్ల శ్రేయస్సు, ప్రగతిని దృష్టిలో పెట్టుకుని హెచ్‌సీఏ క్రికెట్ ఆపరేషన్స్ హెడ్‌గా మాజీ పేసర్ వెంకటేష్ ప్రసాద్‌ను నియమించేందుకు ఆయనతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు తగ్గట్టు త్వరలో కొత్త అంతర్జాతీయ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వంతో చర్చలు జరపనున్నామని, సర్కార్ భూమిస్తే సులభంగా కట్టవచ్చు అన్నారు. అలానే రెండు, మూడు జిల్లా కేంద్రాల్లోనూ స్టేడియాల నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నామని, టెండర్లు పిలిచి మహబూబ్‌నగర్ స్టేడియంలో టర్ఫ్ వికెట్, నిజామాబాద్ స్టేడియంకు చుట్టు ఫెన్సింగ్ వేయనున్నామని తెలిపారు.

## జూలై 8 నుంచి డొమిస్టిక్ సీజన్ ప్రారంభం..

ఈనెల 8 నుంచి డొమిస్టిక్ క్రికెట్ షెడ్యూల్ ప్రారంభమవనుందని కార్యదర్శి దేవ్‌రాజ్ చెప్పారు. అలానే మహిళల లీగ్ క్రికెట్‌ను కూడా ప్రారంభించేందుకు రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ స్టేడియంలో మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మించే ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. కొత్త కోచ్‌లు, అంపైర్లు, గ్రౌండ్స్‌మెన్, స్కోరర్ల ఉద్యోగాల భర్తీ కూడా చేపట్టనున్నామని దేవ్‌రాజ్ తెలిపారు.

## పెండింగ్ ఆడిట్లకు మోక్షం..

2018 నుంచి పెండింగ్‌లో ఉన్న ఆడిట్లను ఆమోదించామని జగన్ మోహన్ రావు తెలిపారు. ఇవి బీసీసీఐకి పంపిస్తే, బీసీసీఐ నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు కూడా రిలీజ్ అవుతాయని చెప్పారు. ఇక, పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఒక కమిటీని వేశామని, ఇందులో అపెక్స్ కౌన్సిల్ నుంచి ఒకరు, ఏజీ నుంచి ఒకరు, ఒక న్యాయవాది ఉంటారని చెప్పారు. వీరు విచారించి, బిల్లులు చెల్లింపులు చేస్తారని జగన్ మోహన్ రావు తెలిపారు.

# పొట్టి ప్రపంచ కప్‌లో.. పొదుపైన బౌలర్.. సాహెూ బుమ్రా భాయ్




అనిశ్చితికి మారుపేరైన క్రికెట్లో ఏదైనా సాధ్యమే. టెస్ట్ క్రికెట్ ను కాస్త మినహాయిస్తే.. వన్డేను కాస్త పక్కన పెడితే.. టి20 వరల్డ్ కప్ లో ఏదైనా జరుగుతుంది.మ్యాచ్ ఎటు వైపైనా మొగ్గుతుంది. శనివారం ముగిసిన టి20 వరల్డ్ కప్ లో ఎన్నో అద్భుతాలు చోటుచేసుకున్నాయి. మరెన్నో ఆశ్చర్యాలు కళ్ళ ముందు కనిపించాయి. అయితే ఇంతటి పొట్టి ఫార్మాట్ లోనూ ఒక పాత సామెతను టీమిండియా ఆటగాడు నిజం చేసి చూపించాడు. ఇంతకీ అతను ఏం చేశాడంటే..క్రికెట్ సర్కిల్లో " బ్యాటర్లు మ్యాచులలో విజయాలు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తారు. కానీ బౌలర్లు ఏకంగా టోర్నమెంట్ లనే కానుకగా అందిస్తారు" అనే ఓ సామెత ఎప్పటికీ చక్కర్లు కొడుతూనే ఉంటుంది. ఎందుకంటే వందల ఏళ్ల క్రికెట్ చరిత్రలో ఈ సామెత అనేక సందర్భాల్లో నిజమైంది కాబట్టి. ప్రస్తుత టి20 వరల్డ్ కప్ లో ఈ సామెతను నిజం చేసి చూపించాడు టీమిండియా ఏస్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా. అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసి సరికొత్త రికార్డు సృష్టించాడు . టీమిండియా కష్టాల్లో ఉన్నప్పుడు.. ఓటమి అంచుల్లో ఉన్నప్పుడు నేనున్నానంటూ ఆపద్బాంధవుడి పాత్ర పోషించాడు. బౌలర్ అంటే వికెట్లు మాత్రమే తీయడం కాదని.. అంతకుమించిన పాత్ర పోషించాలని తన బౌలింగ్ ద్వారా నిరూపించాడు. అందుకే టి20 వరల్డ్ కప్ లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. వాస్తవానికి జస్ ప్రీత్ బుమ్రా కంటే ముందు ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ ఫారూఖీ.. అర్ష్ దీప్ సింగ్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. అయినప్పటికీ జస్ ప్రీత్ బుమ్రా కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ పురస్కారం లభించింది. దీనికి కారణం అతడు పొదుపుగా బౌలింగ్ చేయడమే..జస్ ప్రీత్ బుమ్రా ఇటీవల టీ20 వరల్డ్ కప్ లో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేశాడు.. ప్రస్తుత ఎడిషన్లో 20 ఓవర్లు వేసిన వారిలో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేసిన బౌలర్ ఎవరైనా ఉన్నారంటే.. అది ముమ్మాటికి జస్ ప్రీత్ బుమ్రానే. టి20 లలో ఒక బౌలర్ ఎకానమీ ఆరు ఉంటే చాలా గొప్ప. కానీ జస్ ప్రీత్ బుమ్రా 4.17 ఎకానమీ నమోదు చేశాడు. అంటే ఏ స్థాయిలో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడో అర్థం చేసుకోవచ్చు. ఈ టోర్నీలో 8 మ్యాచ్ లలో బౌలింగ్ చేసిన జస్ ప్రీత్ బుమ్రా 178 బంతులు వేశాడు. అందులో 110 డాట్ బాల్సే. ఇక మిగిలిన 68 బంతులకు 124 పరుగులు ఇచ్చాడు. 15 వికెట్లు పడగొట్టాడు. అయితే వీటిలో రెండు మెయిడిన్లు ఉన్నాయి. ఇక దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో అయితే డాట్ బాల్స్ తో సరికొత్త చరిత్ర సృష్టించాడు.బౌలింగ్ వేసే సమయంలో జస్ ప్రీత్ బుమ్రా యాక్షన్ చాలా విభిన్నంగా ఉంటుంది. అయితే అతడు దానిని టీవీలో చూసే నేర్చుకున్నాడట. జస్ ప్రీత్ బుమ్రా కు ఏడు సంవత్సరాల వయసు ఉన్నప్పుడు తండ్రి చనిపోయాడు. తల్లి దల్జిత్ అనేక కష్టాలు ఎదుర్కొని అతడిని పెంచింది..జస్ ప్రీత్ బుమ్రా కు చిన్నప్పటి కోచ్ లు గా కిషోర్ త్రివేది, కేతుల్ రోహిత్ వ్యవహరించారు. అతని బౌలింగ్ పట్ల వారికి విపరీతమైన నమ్మకం ఉండేది. బౌలింగ్ యాక్షన్ ఎట్టి పరిస్థితుల్లో మార్చవద్దని అతడికి ఆ రోజుల్లోనే సూచనలు చేశారు. ఇక శిక్షణలో అతడు యార్కర్లపై మరింత దృష్టి పెట్టాడు. స్థానిక టోర్నమెంట్లలో 140 కిలోమీటర్ల వేగానికి మించి బంతులు వేసేవాడు. వాస్తవానికి జస్ ప్రీత్ బుమ్రా క్రికెట్ లోకి వెళ్ళటం అతడి తల్లికి ఏమాత్రం ఇష్టం లేదు. కానీ కోచ్ త్రివేది, పురోహిత్ ఆమెకు నచ్చ చెప్పడంతో ఒప్పుకుంది.

# స్టార్ పేసర్ పునరాగమనం.. ఇంగ్లండ్ స్క్వాడ్ ఇదే..!

పొట్టి ప్రపంచ కప్ సెమీస్‌లోనే ఇంటికెళ్లిన ఇంగ్లండ్ జట్టు సొంతగడ్డపై టెస్టు సమరానికి సిద్దమవుతోంది. వెస్టిండీస్‌తో సిరీస్ కోసం ఆదేశ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది.తొలి రెండు టెస్టుల కోసం బెన్ స్టోక్స్ కెప్టెన్‌గా 14 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. తండ్రిని కోల్పోయి ఆటకు దూరమైన స్టార్ పేసర్ క్రిస్ వోక్స్ ఈ సిరీస్‌తో పునరాగమనం చేయనున్నాడు.కుర్రాళ్లు దిల్లాన్ పెన్నింగ్‌టన్, జేమీ స్మిత్‌లతో పాటు చిచ్చరపిడుగు గస్ అట్కిన్సన్ లకు సెలెక్టర్లు తొలి సారి టెస్టు జట్టులో చోటు కల్పించారు. ఇక ఈ టెస్టు సిరీస్‌తో వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ అంతర్జాతీయ కెరీర్ ముగించనున్నాడు.ఇంగ్లండ్ స్క్వాడ్ : బెన్ డకెట్, జాక్ క్రాలే, జో రూట్, ఓలీ పోప్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), గస్ అట్కిన్సన్, జేమ్స్ అండర్సన్, క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్,




మాథ్యూ పాట్స్, దిల్లాన్ పెన్నింగ్‌టన్, జేమీ స్మిత్, డాన్ లారెన్స్.

# అభిమానులకు మరో షాక్.. మరో దిగ్గజ టీమిండియా ప్లేయర్ రిటైర్మెంట్

టీమిండియా టి20 వరల్డ్ కప్ గెలిచింది. 17 సంవత్సరాల తర్వాత మరోసారి పొట్టి ప్రపంచ కప్ అందుకొని రికార్డు సృష్టించింది. వెస్టిండీస్, ఇంగ్లాండ్ జట్ల సరసన నిలిచింది.2007లో వెస్టిండీస్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ లో భారత్ గ్రూప్ దశలోనే వచ్చింది. సరిగా అదే దేశం వేదికగా 2024లో టి20 వరల్డ్ కప్ గెలిచి సత్తా చాటింది. టీమిండియా టి20 వరల్డ్ కప్ గెలిచిన అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పారు.. ఇప్పుడు వారిని అనుసరిస్తూ మరో దిగ్గజ ఆటగాడు కూడా టి20 ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు.టీమిండియాలో రవీంద్ర జడేజాకు మేటి ఆల్ రౌండర్ అనే పేరు ఉంది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్, మధ్యలో ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాలలో సత్తా చాట గలడు. జట్టు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఎలాంటి పాత్రనైనా పోషించేందుకు సిద్ధంగా ఉంటాడు. టీమిండియా సాధించిన విజయాలలో తన వంతు పాత్ర పోషించాడు.. అయితే అటువంటి రవీంద్ర జడేజా అమెరికా – వెస్టిండీస్ వేదికగా జరిగిన టి20 వరల్డ్ కప్ లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. బ్యాట్ తో రాణించలేకపోయాడు. బంతితో ఆకట్టుకోలేకపోయాడు . ఫైనల్ మ్యాచ్ లోనూ ధారాళంగా పరుగులు ఇచ్చాడు. ఆమధ్య అతడి ఎంపిక పట్ల విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ అతని ఆట తీరు పెద్దగా మారలేదు. ఇక టీమ్ ఇండియా వరల్డ్ కప్ గెలిచిన నేపథ్యంలో.. రవీంద్ర జడేజా పొట్టి ఫార్మాట్ నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించాడు.ఇక ఇటీవల ఐపీఎల్లో కూడా రవీంద్ర జడేజా పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. 2023 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్లో గుజరాత్ జట్టు పై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తన భీకరమైన బ్యాటింగ్ తో చెన్నై జట్టును గెలిపించాడు.. ఐదోసారి ట్రోఫీ దక్కించుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక అదే జోరును వన్డే వరల్డ్ కప్ లోనూ చూపించాడు.. కానీ ఇటీవలి ఐపీఎల్ లో తేలిపోయాడు. అదే పేలవమైన ఫామ్ ను టి20 వరల్డ్ కప్ లోనూ కొనసాగించాడు.. మిగతా ఆటగాళ్లు రాణించారు కాబట్టి.. రవీంద్ర జడేజా వైఫల్యం పెద్దగా లెక్కలోకి రాలేదు.. మొత్తానికి యువతరానికి అవకాశం ఇచ్చేందుకు తాను టి20 ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్టు జడేజా ప్రకటించాడు. టి20 వరల్డ్ కప్ విజయం తర్వాత పొట్టి ఫార్మాట్ కు గుడ్ బై చెప్పిన టీమిండియా ఆటగాళ్ల సంఖ్య మూడుకు చేరుకుంది. ఇప్పటికే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టి20 ఫార్మాట్ కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.




# సఫారీలను బెంబేలెత్తించిన స్నేహా రానా. దంచేసిన సునే, లారా

సొంతగడ్డపై వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో టీమిండియా స్పిన్నర్ స్నేహ్ రానా (8/77) విజృంభణతో సఫారీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 266 పరుగులకే ఆలౌటయ్యింది.అనంతరం ఫాలో అన్ ఆడిన సఫారీలు రెండో ఇన్నింగ్స్‌లో పట్టుదల కనబరిచారు. సునే లస్ (109) సెంచరీతో కదం తొక్కగా.. లారా వొల్వార్ట్ (93 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. దాంతో, మూడో రోజు ఆట ముగిసే సరికి దక్షిణాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 232 రన్స్ కొట్టింది. ఇంకా 105 పరుగులు వెనకబడి ఉంది.





## మత్తు మత్తుగా అమ్మడి చూపులు..

బాలీవుడ్ లో గ్లామర్ ఇమేజ్ తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామంతో ఎంట్రీ ఇచ్చి క్లాస్ ఇమేజ్ తెచ్చుకుంది. హను రాఘవపుడి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా చూసిన వారంతా మృణాల్ మాయలో పడిపోయారు.సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసిన మృణాల్ ఆ సినిమాతో కూడా ఆకట్టుకుంది. ఇచ్చిన పాత్రకు తన అభినయంతో మెప్పిస్తూ వస్తున్న అమ్మడు అదరగొట్టేస్తుంది. ఐతే సౌత్ లో తనకు వచ్చిన ఈ ఇమేజ్ ని మార్చాలని చూస్తుంది మృణాల్ ఠాకూర్.బాలీవుడ్ లో తనని లవ్ స్టోరీస్ లో తీసుకోవట్లేదని ఫీల్ అవుతున్న మృణాల్ ఇక్కడ మాత్రం తనలో కూడా గ్లామర్ యాంగిల్ ఉంది అది వాడుకోండని హింట్స్ ఇస్తుంది. అంతేకాదు ఏదైనా ఈవెంట్ లేదా ఫోటో షూట్ లో ఐతే అమ్మడు గ్లామర్ షోతో రెచ్చిపోతుంది. మృణాల్ ఠాకూర్ గ్లామర్ షో గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మడు చేస్తున్న ఈ స్కిన్ షో వల్ల కుర్రాళ్లని తెగ డిస్టర్బ్ అవుతున్నారు.లేటెస్ట్ గా అమ్మడు ఫేస్ మ్యాగజైన్ కోసం అదిరిపోయే ఫోటో షూట్ చేసింది. అమ్మడికి ఉన్న క్లాస్ ఇమేజ్ కి ఆమె చేస్తున్న ఈ షోకి అసలేమాత్రం సంబంధం లేదు. పరువాల విందే కాదు కేవల కళ్లతోనే మత్తెక్కించేస్తుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో తనకు ఉన్న ఈ ఇమేజ్ ని మార్చి కొత్తగా గ్లామర్ ఇమేజ్ తెచ్చుకునే ప్రయత్నాల్లో రెచ్చిపోతుంది మృణాల్. తెలుగులో 3 సినిమాలు చేయగా 2 హిట్లు కొట్టిన మృణాల్ ప్రస్తుతం తన తర్వాత సినిమా సైన్ చేయలేదు. హిందీలో మాత్రం అవకాశాలతో దూసుకెళ్తుంది మృణాల్. సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అదరగొడుతున్న మృణాల్ అక్కడ ఇక్కడ మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంటూనే మరోపక్క గ్లామర్ ఇమేజ్ కోసం ట్రై చేస్తుంది. కచ్చితంగా మృణాల్ ఠాకూర్ కెరీర్ కొన్నాళ్లు ఇదే రేంజ్ లో దూసుకెళ్తుందని చెప్పొచ్చు.





## ఖుషీ స్వెట్టర్ కోరిక.. చీరలో వేదిక.. కోర్టులో రెజీనా

స్వెట్టర్ వేసుకునే వాతావరణం కోసం ఎదురు చూస్తున్నా అంటోంది ఖుషీకపూర్ జీవితమనే కోర్టులో కచ్చితమైన అడుగు వేయడం మరింత ఇష్టమని కొత్త స్టిల్స్ పంచుకుంది రెజీనామీ ఫేవరెట్ ఫొటో ఏది? అంటూ చీరకట్టులో హొయలొలికిస్తూ దర్శనమిచ్చింది వేదికవరల్డ్‌కప్ గెలిచిన తర్వాత వచ్చిన గ్లో ఇది అంటూ చిరునవ్వులు చిందిస్తోంది వర్ష బొల్లమ్మ.. ఇలా సామాజిక మాధ్యమాల వేదికగా సినీతారలు పంచుకున్న ఆసక్తికర అప్‌డేట్స్ మీకోసం..ఆషికా రంగనాథ్

## బాల నటిగా.. మోడల్‌గా.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా..

అనుష్కా సేన్.. టీవీ.. సినిమా.. ఓటీటీ స్క్రీన్స్‌కి న్యూ ఫేస్ కాదు.. గ్లామర్ ఫీల్డ్‌కి న్యూ నేమ్ కాదు. ఆ ఫేమ్ కూడా ఆమెకు కొత్త కాదు. బాల నటిగా..మోడల్‌గా.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా చిన్న వయసులోనే ఎంతో ఘనతను సాధించేసింది.అనుష్కా పుట్టింది రాంచీ (జార?ండ్)లో. పెరిగింది ముంబైలో. నాన్న.. అనిర్వాణ్ సేన్, బయోమెడికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్. అమ్మ.. రాజ్‌రూపా సేన్, గృహిణి. కూతురి ఉన్నతి వెనుకున్నది ఆ ఇద్దరే! అనుష్కా ప్రస్తుతం.. సినిమాటోగ్రఫీలో డిగ్రీ చదువుతోంది.చైల్డ్ ఆర్టిస్ట్‌గా జీటీవీ 'యహా మై ఘర్ ఘర్ ఖేలీ' అనే సీరియల్‌తో పరిచయం అయింది. 'దేవోంకా దేవ్ మహాదేవ్'లో బాల పార్వతి, 'బాల్ వీర్'లో మెహెర్ పాత్రతో పాపులర్ అయింది. తర్వాత క్రికెటర్ ధోనీతో కలసి చేసిన ఒక కమర్షియల్ యాడ్‌తో మరింత ఫేమస్ అయింది. అంతేకాదు ఆ యాడ్‌తో ధోనీకి ఆమెకూ మధ్య చిక్కీ అండ్ చాచా (చిక్కీ అండ్ బాబాయ్)గా అనుబంధమూ బలపడింది.చైల్డ్ ఆర్టిస్ట్‌గానే అనుష్కా 'క్రేజీ కుక్కడ్ ఫ్యామిలీ'తో బాలీవుడ్‌లోకి ఎంటర్ అయింది. దాని తర్వాత కొంత గ్యాప్ తీసుకుని చదువు మీద శ్రద్ధ పెట్టింది. 2018లో 'ఇంటర్నెట్ వాలా లవ్'తో మళ్లీ బుల్లితెర మీద కనిపించసాగింది. యంగ్ ఆర్టిస్ట్‌గా అనుష్కాకు కీర్తి సంపాదించిపెట్టిన సీరియల్ 'ఝాన్సీ కీ రాణీ'. అందులో ఆమెది టైటిల్ రోల్! 'లిహాఫ్ .. ద క్విల్ట్' అనే సినిమాలో అనుష్కా సేన్ యుక్తవయసు ఇస్మత్ చుగ్తాయ్‌గా నటించింది. అది ఆమెకు మంచి నటిగా గుర్తింపునిచ్చింది.ఓ వైపు సీరియళ్లు, సినిమాలు చేస్తూనే ఇంకో వైపు వీడియో ఆల్బమ్స్‌లోనూ తన అభినయ కళను చాటసాగింది. ఇటు ఓటీటీ అవకాశాలూ వరుసకట్టాయి. అలా 'క్రాష్', 'స్వాంగ్' సిరీస్‌లలో నటించింది. తాజాగా 'దిల్ దోస్తీ డైలమా'లోనూ ప్రధాన భూమిక పోషించింది. అందులోని ఆమె నటన అభిమానులవే కాదు విమర్శకుల ప్రశంసలూ అందుకుంటోంది. ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో స్ట్రీమ్ అవుతోంది.అనుష్కా సినిమాలు, సీరియళ్లు, సిరీస్‌లకే



కాదు సోషల్ మీడియా పోస్ట్‌లకూ వీర ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. లక్షల్లో సబ్‌స్క్రైబర్స్, కోట్లలో ఫాలోవర్స్‌తో చిన్నవయసులోనే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారింది. ఈ పాపులారిటే ఆమెకు కొరియన్ సినిమా చాన్స్‌నూ తెచ్చిపెట్టింది. అలా అనుష్కా ఇప్పుడు గ్లోబల్ స్టార్ అయిపోయింది.కొరియన్ డ్రామాస్ అంటే కళ్లింత చేసుకుంటా. అలాంటి నాకు కొరియన్ మూవీలో చాన్స్ వచ్చిందని తెలియగానే క్లౌడ్ 9లో తేలిపోయా! ఇదంతా నా అభిమానుల బ్లెస్సింగ్స్ వల్లే పాజిబుల్ అయిందని నమ్ముతా! ఫ్యాన్సే నా సైన్యం! సోషల్ మీడియాలో వాళ్లతో ఇంటరాక్ట్ అయినప్పుడల్లా పాజిటివ్ ఎనర్జీతో చార్జ్ అవుతాను. కాన్ఫిడెంట్‌గా ఫీలవుతాను! – అనుష్కా సేన్

## మోక్షజ్ఞ విషయంలో బాలయ్యకు చుక్కలు చూపిస్తున్న కూతుళ్లు..



ఎస్ ప్రస్తుతం ఇదే న్యూస్ వైరల్‌గా మారింది. బాలకృష్ణకు తన ఇద్దరు కూతుళ్లు బ్రహ్మణి, తేజస్విని చుక్కలు చూపిస్తున్నారు అంటూ.. వాటికి కారణం కొడుకు మోక్షజ్ఞనే అంటూ వార్తలు వైరల్ అవుతున్నాయి.ఇంతకీ అసలు ఈ గొడవలకు కారణం ఏంటో ఒకసారి చూద్దాం. నందమూరి నటసింహం బాలయ్యకు ముగ్గురు పిల్లలన్న సంగతి తెలిసిందే. ఇద్దరు కూతుళ్లు, ఒక అబ్బాయి. నందమూరి ఫ్యామిలీ సిద్ధాంతం ప్రకారం అమ్మాయిలు సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉంటారు. అలా ఎన్టీఆర్ కూతుళ్లు, మనవరాలు ఇప్పటివరకు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టలేదు. కనీసం నిర్మాణం, దర్శకత్వం వైపు కూడా వారు రాకపోవడం ఎన్టీఆర్ కుమారులు మనవళ్లు మాత్రమే హీరోలు, నిర్మాతలుగా రాణిస్తున్నారు. అయితే ప్రస్తుతం తరం మారడంతో.. ఆలోచన విధానాన్ని కూడా మార్చారు.. అమ్మాయిలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారు. టాలీవుడ్ హీరోల కూతుళ్లు హీరోయిన్స్ కావడం మనం ఇప్పటికే చూస్తున్నాం.



## ప్రభాస్ సినిమాలో ఆఫర్ వచ్చినా రిజెక్ట్ చేసిన శ్రీముఖి..

యస్.. ప్రజెంట్ ఇదే న్యూస్ బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా ఏ బ్యూటీ అయినా సరే ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ సినిమాలో అవకాశం వస్తే మిస్ చేసుకోదు.అది అందరికీ తెలిసిందే . అయితే శ్రీముఖి మాత్రం మేకర్స్ అడిగినా కూడా ప్రభాస్ సినిమాలో నటించను అని తెగేసి చెప్పేసిందట. ఆ సినిమా మరేదో కాదు మిస్టర్ పర్ఫెక్ట్ . ఎస్ ఈ సినిమాలో ప్రభాస్ కి సిస్టర్ క్యారెక్టర్ లో శ్రీముఖిని అప్రోచ్ అయ్యారట మేకర్స్ .ప్రభాస్ లాంటి డార్లింగ్ హీరోకి సిస్టర్ గానా చచ్చిన చేయను అంటూ సినిమా రిజెక్ట్ చేసిందట . అప్పట్లో ఈ న్యూస్ బాగా సంచలనంగా మారింది . అంతేకాదు పలు సందర్భాలలో శ్రీముఖినే స్వయంగా ప్రభాస్ కి వీరాభిమానిని అనే విషయాన్ని ఒప్పుకుంది. యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన శ్రీముఖి పలు సినిమాల్లో కూడా నటించింది . కొందరు హీరోలకి సిస్టర్ రోల్ లో కూడా నటించి మెప్పించింది .బోల్డ్ హీరోయిన్గా కూడా పాత్రలు చేసింది.కానీ శ్రీముఖి వెండితెరపై కన్నా బుల్లితెర పైన సక్సెస్ అయింది . ప్రెసెంట్ టాప్ యాంకర్ గా తన హవాను కొనసాగిస్తుంది. అందం విషయంలో శ్రీముఖి పాన్ ఇండియా హీరోయిన్స్ కే మించిపోతుంది. అంతేకాదు.. చాలా చాలా టాలెంటెడ్.. ఈ అమ్మాయి గురించి ఎంత చెప్పుకున్నా కూడా తక్కువే. అంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి..!

